డిటెక్టివ్ పాట్ కథ

మాయమైన అమ్మాయి

కె. శ్రీమన్నారాయణ



ఆవేళ శనివారం. అప్పుడే భోజనంచేసి సావిట్లో కొచ్చాను. 'ఒరేయ్! శంకరం' అంటూ పిలిచాడు వీధిలోంచి సుబ్బిగాడు.

కొంచెం ఆశ్చర్యం వేసింది - ఎందుకంటారేమో - 'ఏదీ కానివేళ - అంటే వాడికేసుమండీ, రాత్రి ఎనిమిది గంటలప్పుడు, పనిగట్టుకు వచ్చాడేమి చెప్మా' అనుకుంటూ 'రారా లోపలికి' అన్నాను.

'అలా పోదాం రా' అన్నాడు.

వాడూ, నేనూ చిన్నతనం నుంచీ స్నేహితులం. ఒకస్కూల్లోనే చదువుకున్నాం. ఒక్కసారే స్కూల్ ఫైనల్ పాస్ అయ్యాము. రెండు సంవత్సరాలు యిద్దరం కలిసి ఖాళీగా తిరిగాము. వాడి అదృష్టమే అనాలో దురదృష్టమే అనాలో తెలియదుకాని ఎస్. ఎన్. ఎమ్. కోర్టులో గుమాస్తా ఉద్యోగం దొరికింది. దేదీప్యమానంగా వెలిగించేస్తున్నాడు వాడి జీవితాన్ని ఆఫీసులో రాత్రింబవళ్లు! నేనుమాత్రం ఇప్పటికీ నిరుద్యోగినే. అందుకే ఈ అయిదారు నెలల్నుంచి వాడూ నేనూ కలసి తృప్తిగా మాట్లాడుకోవడం జరగలేదు. ఎప్పుడైనా బజార్లో కనబడితే 'ఛస్తున్నానురా [illegible] ఉద్యోగం, యిదీని యిప్పుడు మళ్ళీ పోవాలి, భోజనంచేసి' అనుకుంటూ వెళ్ళిపోయేవాడు.

'అలాంటిది యీవేళ ఇంత సావకాశంగా వచ్చాడు కదా' అనే సంతోషంతో గబగబా బట్టలేసుకుని, బయటికి వచ్చాను. ఇద్దరం బయలుదేరాం.

మిత్రులుగా మాఇద్దరిమధ్యా వుండే సన్నిహితత్వము ఆత్మబంధువుల మధ్య సన్నిహితత్వముకంటె గొప్పది. అలాగే మా ఇద్దరికీ ఇంకొక నేస్తానికీ అలాంటి సన్నిహితత్వమే ఉన్నది. అది మా వూరిమధ్య రాతిచెఱువు.

నాలుగువైపులా నాలుగు ఫర్లాంగు లుంటుంది. గట్టులో చాలభాగం రాతితో కట్టడంవల్ల ఆపేరు వచ్చివుండవచ్చు. మండు వేసవిలోనయితం నిండుగర్భిణిలా కనిపిస్తుంది నీటితో. నీటిమీద బాగా వ్యాపించిపోయిన పచ్చని తామరాకుల మధ్య ఎఱ్ఱ తామర పువ్వులతో చాల శోభాయమానముగా ఉంటుంది. అనువుగా ఉన్న ప్రదేశాలలో నుంచొని, చేపలకోసం జపాలు చేసే కొంగలు కనిపిస్తాయి పగటివేళ.

మేము రోజూ సాయంత్రమో, రాత్రి భోజనాలు చేసిన తరవాతో దీని గట్టుమీదకు వచ్చి మాకున్న అనేక సమస్యలను చర్చించుకొనే వాళ్ళం. మా మధ్య వుండే ఏ ఆంతరంగిక విషయమూ మా నేస్తానికి తెలియనిదికాదు. అందుకే మేం ఫలానా చోటికి వెళ్లాలని నిశ్చయించుకోకుండానే

మా కాళ్లు చెఱువుగట్టుమీదకి తీసికొచ్చే శాయి.

సుబ్బిగాడు ఉద్యోగంలో చేరినతర్వాత మే మిద్దరం కలసిరావడం యిదే ప్రథమం.

మబ్బుల్ని చీల్చుకొని వచ్చిన చంద్రుని కిరణాలు చెఱువులోని నీటిమీదపడి ప్రతిబింబించి 'మీ రిద్దరు కలసి ఎన్నాళ్ళకి నా దగ్గరకు వచ్చారు' అని సంతోషంతో ఫక్కున నవ్వినట్టయింది. చల్లగా వీస్తున్న పిల్లగాలులు అంతవరకూ యింకా చెవుల్లో గింగురుమంటూన్న బజారుగోలని ఒక్కసారి తుడిచేశాయి. 'మమ్మల్ని ఆప్యాయంగా ఆహ్వానిస్తున్నదా?' అన్నట్టు చెఱువులోని నీరు చలిగించసాగింది.

సిగరెట్టు వెలిగించి సుబ్బిగాడి వంక చూశాను. సహజంగా సరదామనిషి అవడం వల్ల లోపల ఎన్ని తొందరలు, ఉపద్రవాలున్నా పైకిమాత్రం ఎప్పుడూ చిద్విలాసంగానే వుంటాడు. కాని యివ్వాళ మాత్రం అర్థంకాని వెధవమొహం పెట్టి మౌనంగా కూర్చున్నాడు.

'ఏమిటిరా సంగతి?' అన్నాను, 'కారణం ఏమైవుంటుందా?' అని ఆలోచిస్తూ.

నా మాటలు వినిపించుకున్నట్టు కనబడ లేదు. వాడేదో ఊహాలోకంలో పడి కొట్టుకుంటున్నాడు. మళ్ళీ అడిగాను.

'అబ్బే! ఒక అమ్మాయీ...' అంటూ దీర్ఘంతీసి మళ్ళీ ఆలోచనలో మునిగి పోయాడు.

అమ్మాయి! నాకు కుతూహలం ఎక్కువయింది.

'ఇదేదైనా లవ్ గొడవేమో' అనుకొని, 'ఎవరి అమ్మాయిరా? ఏం చేసింది?' అన్నాను.

వా డసలు యీ లోకంలో వుంటేగా నా మాటలు వినిపించుకోడానికి- కనుబొమలు ముడేసి, కళ్ళు చిన్నవిచేసేసి, ముఖాన్ని చిట్లించేస్తున్నాడు గడ్డంకింద చెయ్యిపెట్టుకొని.

భుజం పట్టుకొని ఊపాను. "ఈలోకంలో ఉన్నట్టేనా?"

"ఆ! ఆ! చెబుతా. ఆ అమ్మాయేమో..." అనేసి వూరుకున్నాడు. నాకు కుతూహలం ఎక్కువయ్యేకొలదీ వీడు ఆలస్యం చేస్తున్నాడు. చిరాకేసింది. 'ఒరేయ్! చెప్పేదేదో పూర్తిగా సరిగ్గా చెప్పరా. లేకపోతే మా నేయ్' అన్నాను విసుగ్గా.

'చెప్పేస్తున్నానురా' అంటూ గొంతు సవరించుకొని 'ఆ అమ్మాయి మాయమైపోయింది!' అని పెద్దగా నిట్టూర్చాడు.

'చంపావురా బాబు! చెప్పవలసిందంతా చెప్పకుండా ఏమిటిదీ? ఎవరి అమ్మాయీ? ఎప్పుడు మాయమైపోయింది? ఎలా మాయమైపోయింది? అసలు ఆ అమ్మాయికీ మనకీ సంబంధం ఏమిటే?'

"అందుకేరా నిన్ను తీసికొచ్చింది. అది హత్యా! ఆత్మహత్యా! ఎలోప్‌మెంటా! లేక!... లేకా..."

"ఏడ్చినట్టేవుంది! తుదీలేదు - మొదలూ లేదు! ఎందుకొచ్చిన సంధి ప్రేలాపన! ఒరేయ్! చెప్పితే సరిగ్గాచెప్పు. లేకపోతే ఆ విషయం వదిలేయ్" అన్నాను.

'చెప్తానుండరా' అంటూ జేబులో చేయి పెట్టాడు.

'వీ డేదో చూపించేలాగున్నాడు,యిదేదో తీవ్ర విషయమే' అనుకొని నోరావలించి చూస్తూ కూర్చున్నాను.

తీరా చూస్తే చుట్ట, అగ్గిపెట్టె తీశాడు.

'కానీ! కానీ!' అన్నాడు.

గట్టిగాదమ్ములాగి ప్రారంభించాడు."చిన్నప్పుడు-అంటే మన చిన్నప్పుడన్నమాట. మా ఇంటిలో వీర్రాజు అని ఒకడు పనిచేసేవాడు. చాలామంచివాడులే. చిన్నప్పుడు నన్ను ఎత్తుకొని పెంచాడట. మా యింటిలోనే తిండీ, బట్ట అంతాను. పదేళ్లు పనిచేశాడు. ఇప్పుడు పెళ్లీ, గిళ్లీ అన్నీ చేసేసుకొని యేలేశ్వరంలో ఒక సైకిల్ షాపు పెట్టాడు. చాలా బాగుందిలే వాడిపనిప్పుడు.'

'వా డేం చేశాడు?'

'వారంరోజుల క్రితం వాడూ, వాడి మరదలు, బావమరదీ ముగ్గురూ వచ్చారు.'

'ఎక్కడికి?'

'మనవూరే! ప్లీడరుగారింటికి వచ్చి మా యింటికివచ్చారు. ఆరాత్రి భోజనాలయ్యాక వాళ్ళిద్దరూ కలసి...'

"ఎవరిద్దరూ?"

'బావా, మరదుళ్ళురా'

'మూడోవా డేమయ్యాడు?'

'ఆ సాయంత్రం వాడు యేలేశ్వరం వెళ్ళిపోయాడు! వాళ్ళిద్దరూ కలసి బుఱ్ఱకథ కెళ్ళారు.కథ అయిపోయినతర్వాత వీర్రాజు మాయింటికి వచ్చేటప్పటికి నేను మెలుకువగా నేవున్నాను.తొందర తొందరగా వచ్చి, 'అమ్మాయి, యింటికి వచ్చేసిందాండి!' అంటూ గాభరాగా అడిగేడు.

"రా లేదు. నీకూడా బుఱ్ఱకథ కొచ్చిందేమో?" అన్నాను.

"వచ్చిందండి. కథ అయిపోయినతర్వాత కనబడలేదు. పేరెట్టి గట్టిగా పిలిచేనండి. పలక లేదు. ముందుగాని వచ్చేసిందేమో"అనుకున్నాను. "కొంచెం వెదుకుదాం ర"మ్మన్నాడు.

'ఆ అమ్మాయి వంటిమీద అయిదువందల రూపాయలు కిమ్మత్తుచేసే బంగారం వుందట. వాడి వాచీ, పాతికరూపాయలు ఆ అమ్మాయి దగ్గరే వున్నాయట. లబో లబోమన్నాడు. తెగవెదికాం, తెల్లవార్లూనూ. ఎక్కడా కనబడలేదు. ఆ నూరుకుంటూ పోయాడు మళ్ళీ యేలేశ్వరం ఆమర్నాడు, అక్కడా లేదట. ఆతరవాతేమో వీర్రాకే సైకిలొకటి తాకట్టుపెట్టి వాడూ, వాడి బావమరిదీ కలసి వాళ్ళ చుట్టాలింటికిగాని పోయిందేమో"అని ఇటు కోటిపల్లి, అటు ఏలూరు,అలా అనకాపల్లిదాకా వెళ్లి చూసొచ్చారు. ఎక్కడా కనబడలేదు. ఏంచేస్తే మంచిదని సలహా అడగడానికి వచ్చారు వాళ్లింతామళ్లీని.'

'ఎవరంతా?'

'ఆ అమ్మాయి తల్లీ, తండ్రీ, అన్నాను.'

'వీర్రాజు ఏమయ్యాడు?'

'రేపు వస్తాడట డబ్బట్టుకొని'

'ఆ అమ్మాయికి పెళ్లిఅయిందా?'

'ఆ! అన్నట్టు చెప్పడంమరిచిపోయాను. అమ్మాయికి పెళ్లిఅయింది. మొగుడు రౌడీ అట. బాగా చూడడట. తాగొచ్చి రోజూ కొడతాడట. విడాకులిప్పించే వుద్దేశంతోటే వీర్రాజు ఈవూరు ప్లీడరుగారింటికి తీసుకొచ్చాడు.'

'ఆ అమ్మాయిని చూశావా? ఎలా గుంటుంది?'

'చూశాను. పదహారేళ్లుంటాయి. ఎఱ్ఱగా వుంటుంది. కొంచెంబొద్దుగా, చూడ్డానికి బాగానే ... పాపం! ఏమైపోయిందంటావురా?'

"ఆఅమ్మాయి అన్న యిక్కడే వున్నాడు కదూ?"

"ఉన్నాడు"

"తీసుకొద్దాం పద"

*　　*

మేము ముగ్గురం కలసి మళ్ళీ గట్టుమీదకు వచ్చేటప్పటికి పదయింది.

"నీ పేరేమిటి?" అడిగాను నేను.

"రాజు"

"ఇరవై యేళ్ళుంటాయి కాని అమాయకంగా వున్నాడు.

"నువ్వేం పనిచేస్తావు?"

"ఎవసాయమండీ! నేనూ మాఅయ్యాను"

"మీ చెల్లెలు పేరు?"

"పాపయ్యమ్మ"

"మీ చెల్లెలికి పెళ్ళయి ఎన్నాళ్ళవుతుంది?"

"రెండో సంవత్సరమండి"

"మీ చెల్లెలు అత్తవారు బాగా చూడరా?

"తాగొచ్చి రోజూ చిదగ్గొడతాడండి మా చెల్లెమ్మని. దానికి తోడు అత్తేమో లేనిపోని మాటలన్నీ చెబుతుందండి కొడుక్కి. అందుకే వాళ్ళింటికి వెళ్లదండి."

"అత్తవారింటికి వెళ్ళి ఎన్నాళ్లవుతుంది?

"పెళ్లయినతర్వాత ఒకసారే వెళ్ళిందండి. వెళ్ళి రెండు నెలలైనా వుండలేదండి."

"ఈమధ్య వా ళ్ళెప్పుడైనా వచ్చారా మీ యింటికి?"

"వచ్చారండి. వచ్చి మా చెల్లెమ్మని పంపు

★ మాయమైన అమ్మాయి ★

మని అడిగేరు. పంపకపోతే కుదరదని పెద్ద పేచీ పెట్టాడు మా బావమరది. వెళ్ళను గాక వెళ్లనంది మా చెల్లెమ్మ "ఎలాగ రావో చూస్తాగా!" అంటూ వెళ్ళిపోయాడు కోపంగా అందుకే ఎలాగూ కుదరదని మా బావ యీవూరు తీసుకొచ్చాడండి."

మీబావకుపెళ్లయిఎన్నాళ్లవుతుంది?నువ్వే మీఅనుకోకు. ఉన్నది ఉన్నట్టు చెప్పు."

"ముందొక పెళ్ళయిందండి. ఆవిడని వది లేశాడు. మా అక్కనిచ్చి మూడేళ్ళవుతాది"

"ఎందుకు వదిలేశాడు?"

"అందంగా వుండదని"

"మీ అక్క అందంగా వుంటుందా?"

"అందంగానే వుంటాదండి"

"మీ చెల్లెమ్మో?"

"మా అక్కకంటే అందంగా వుంటా దండి. గడుసుది కూడాను."

'ఉహూఁ! నువ్వు మళ్ళఎందుకు వెళ్లావు యేలేశ్వరం?'

'ప్లీడరుగారు డబ్బు ఎక్కువ అడిగే లాగున్నారు.' "ఎందుకైనా మంచిది, పాతిక రూపాయలు పట్టుకురా యింటికెళ్ళి" అన్నాడండి మాబావ.

"మళ్ళీ నువ్వెప్పుడొచ్చావు?"

మర్నాడు పొద్దున్న పదింటికల్లా వచ్చా నండి పెద్దాపురం డబ్బట్టుకొని."

"వచ్చి?"

"వీరింటికి వెళ్ళానండి. వీరి నాన్నగారు యీ విషయం అంతా చెప్పారండి. మా బావకూడా వెళ్ళిపోయినట్టు చెప్పారు. అప్పుడు నేను మళ్ళీ సైకిలెక్కి మావూరు బయలుదేరానండి. నాకు మాబావ బస్సులో కనబడ్డాడండి"

"ఏబస్సులో?"

"మావూరి బస్సులోనండి"

"ఎక్కడ?"

"పెద్దాపురానికి జగ్గంపేటకీ మధ్య"

"పెద్దాపురానికీ జగ్గంపేటకీఎన్నిమైళ్లు?"

"అయిదు కోసులుంటాదండి"

"నువ్వు చూశావా? మీ బావ చూశాడా?"

"నేనూ చూశానండి. మా బావా చూశాడు."

"చూసి అక్కడ దిగిపోయాడా?"

"లేదండి. జగ్గంపేటలో దిగి సైకిలేసు కొని వచ్చి నాకెదురయ్యాడండి."

"సైకిలెక్కడిది?"

"అతనిదేనండి. మేం ముందు యిక్కడికి వచ్చేటప్పుడు మా బావ సైకిలుమీద మేము బస్సులోనూ వచ్చామండి. ఇప్పుడది టాప్ మీద పడేశాడన్నమాటండి.

"ఉహూఁ! తరువాత ఏం చేశారు మీ రిద్దరూ? జరిగింది జరిగినట్టు చెప్పు?"

"దారిలో మళ్ళీ చెప్పాడండి యీ సంగతి మాబావ. జగ్గంపేటలో కాఫీ తాగ డానికి దిగేనండి. మాబావ ఎవరో వాళ్ల స్నేహితులింటికి వెళ్ళాడండి. కాఫీ తాగే శాక యింకా రావడంలేదని మాబావ వెళ్ళిన స్నేహితులింటికి..."

"నువ్వూ వెళ్ళావు. అవునా?"

"లేదండి! నేనూ వెళ్లేటప్పటికి మాబావ వచ్చేస్తున్నాడండి యింట్లోంచి. మళ్ళీ మేమి ద్దరం కలసి మావూరు వెళ్ళిపోయామండి. ఈ సంగతి విని మావాళ్లు మాబావను తిట్టారండి. మా బావ తలకాయ స్తంభానికేసి కొట్టేసుకున్నాడండి. వెంటనే నేనూ, మా బావా మా చుట్టాలెక్కడెక్కడ వున్నారో అన్ని వూళ్ళూ తిరిగేమండి. ఎక్కడా లేదు. సమయానికి డబ్బు చేతిలో లేకపోతే సైకి లొకటి తాకట్టు పెట్టాడండి. మేం యిక్క డికి వచ్చింది లగాయతు ఖర్చంతా మా బావే పెట్టుకున్నాడండి."

"మీ చెల్లెలు వంటిమీద ఏయే వస్తువు లున్నాయి?"

"చెవులికి దుద్దులు, లోలకులు, మెళ్లో రెండుపేట్ల గొలుసు, చేతులుకి రెండు జతల గాజులు, కాళ్లకి వెండిపట్టీలు వున్నాయండి. మేం ముందు తీసికొచ్చిన పాతిక రూపా యలు మా బావ వాచీవున్న సంచీ దాని దగ్గరే వున్నాయండి."

"మీ చెల్లెలు అత్తారిదేవూరు?"

"మావూరేనండి."

"మీరు యిక్కడికి రావడం వాళ్ళకి తెలుసా?"

"ఏమో! నాకు తెలియదండి."

"మీ చెల్లెలు అత్తవారింటికి వెళ్ళి చూశారా?"

"చూశామండి, అక్కడా లేదు."

"మీ బావమరిది వూళ్ళో వున్నాడా?"

"లేదండి. ఏదో వూరు వెళ్ళాడట!"

"ఎప్పుడు వెళ్ళాడు? ఏవూరు వెళ్ళాడు?"

"వాళ్ళెవ్వరూ చెప్పడంలేదండి!"

"ఏరా! సుబ్బారావూ, అర్థమైందా?"

"అదేరా! నేనూ అనుకుంటున్నాను. మనం వెళ్ళి ఎంక్వయిరీచేస్తే?"

"ఎప్పుడూ?"

"ఇప్పుడే! రేపు ఆఫీసు శెలవు. తెల్లారే టప్పటికి ఏలేశ్వరం వెళ్ళిపోతాం సైకిళ్ళ మీద"

* * *

మేం ముగ్గురం సైకిళ్ళు సమకూర్చుకొని బయలుదేరేటప్పటికి పదకొండయింది.

పుచ్చ పువ్వులా వుంది వెన్నెల. కాని పూర్తిగా తారురోడ్డు పడలేదు. రెండుమైళ్ల వరకే వుంది అంతవరకూ హుషారుగానే వెళ్ళిపోయాము. అక్కడనుంచి గతుకులు పడి ఎగుడుదిగుడులుగానున్న రోడ్డు సామాన్య మానవజీవితాన్ని స్ఫురింపజేస్తూ వుంది. కీచు రాళ్ళధ్వని తప్పించి నిశ్శబ్దంగానే వుంది. భావి కార్యక్రమాన్ని గురించిన ఆలోచనల్లో మౌనంగా వుండి పోయాను, వాళ్ళుకూడా ఏవో ఆలోచనల్లో వుండి బరువుగా తొక్కుతున్నారు. ఎలా గయితేం, రెండుగంటలు కష్టపడి జగ్గంపేట పొలిమేరకు వచ్చాము.

"సుబ్బీ! యిక్కడ దిగాలిరా?" అన్నాను.

"వీ డేదో వెనక్కి మళ్ళించేలాగున్నా డనుకొని "ఏవిటిరో! అప్పుడే అయి పోయిందేవిటి చవుర్రు?" అన్నాడు.

"అదికాదురా? తిన్నగా పోలీసు స్టేషనుకి దారితియ్యి!"

"ఎందుకు?"

"నువ్వేమీ అడ్డుచెప్పకుండా ముందు స్టేషనుకు పదరా!"

దేవి కో., పోటీ నెం. 25 D. లో రు. 75,000 గెలువండి.

అంతా కరక్టుకు రూ. 65000 మొదటి 8 నెంబరుకు రూ. 7000 మొదటి 2 నెంబర్లుకు రూ. 3000 కి-సొల్యూషన్ను అణాలు 4. రూల్సుకు అణాలు 4. ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/. పోస్టుచేయుటకు ఆఖరు తేది 2-2-57 ఫలితముల తేది 16-2-57

34 నుండి 38 వరకు గల అంకెలను వాడిన అంకెను వాడకుండ మొత్తము చేసినచో 180 రావలెను నిబంధనలు (రూల్సు) ఇదివరకు వలెనే. వసూలునుబట్టి బహుమతులు మారుచుండును. పోటీ రుసుము ఎం. ఓ. ద్వారా పంపి, రసీదు జత పర్చండి ఇంగ్లీషులో వ్రాయండి. DEVI CO 59 A. B. ROAD, CHOOLAI, MADRAS - 7

23 D నెం. యొక్క ఫలితము |27|22|23|26|25|24|21| 21 డికి 1-వ బహుమానం రూ. 1680 (28 మంది) 2 వ బహుమానం రూ. 182 (36 మంది) 3 వ బహుమానం రూ 78 (180 మంది)

నామాటల్లోని నిశ్చితాభిప్రాయాన్ని గ్రహించాడు. తిన్నగా స్టేషనుకి వెళ్ళాం. అదృష్టవశాత్తూ మావాణ్ని ఎరిగున్న సెంట్రీ ఒకడున్నాడు. మమ్మల్ని చూసి "యిలా వచ్చారేం?" అని పలకరించాడు.

"పనుంటే వచ్చాం!" అన్నాను.

"ఏమిటి పని?"

ఇలా రమ్మని సైగచేసి చెవిలో 'అనుమానంగావున్న ఓ యిల్లు సోదాచేయాలి! మీరొకసారి వస్తారా?' అన్నాను.

"ఏమిటి సంగతి?" అన్నట్టు చూశాడు.

"తరువాత మీకే తెలుస్తుంది. దబ్బున రావాలి!"

కునికిపాట్లు పడుతున్న మరోకాని స్టేబుల్‌ని లేపి 'యిప్పుడే వస్తాను. కొంచెం మెలుకువగా వుండ'మని హెచ్చరించి మాకూడా బయలుదేరాడు.

'ఆవేళ మీ బావ వెళ్ళాడన్నావే? ఆ యింటికి తీసికెళ్ళు' మని రాజుతో చెప్పాను. స్టేషనుకి దక్షిణంగా దాదాపు వూరి చివరికి తీసికెళ్ళి అక్కడ ఓచిన్న తాటాకు యిల్లు చూపించాడు. వీధి తలుపులు మూసివున్నాయి. అప్పుడే యేమీ చేయవద్దని మావాళ్ళందరికీ చెప్పాను.

మెల్లగా చప్పుడు చేయకుండా ఒకసారి యింటిచుట్టూ తిరిగేము. ఎటువైపూ ఒకకిటికీ ఐనా లేదు. ఆయిల్లంతా ఒకేగదిలా వుంది. అవతలమాత్రం ఒక గుమ్మం వుంది. అది కూడా మూసేవుంది. రాజుని కానిస్టేబుల్‌ని అక్కడుంచి నేనూ, సుబ్బీ వీధి గుమ్మంలోకి వచ్చాము. మూసివున్న తలుపు సందుల్లోంచి లోపల వెలుగుతున్న దీపపుకాంతి మెట్లమీద పడుతూ వుంది. లోపలినుంచి ఎవరివో మాటలు వినిపిస్తున్నాయి!

"నామాట విని నాకూడా వచ్చేయ్! ఎందుకు యింతసేపు బతిమాలించుకొంటావ్!

"ఎక్కడికి?"

"నేతీసికెళ్ళిపోతాగా! ఇవ్వాళే సైకిలు షాపు, బేరంపెట్టాను వెయ్యిరూపాయలికి. అవిపట్టుకొని మంచిటౌనుకి వెళ్ళిపోదాం! నీకేమీ లోటు రానివ్వను. హాయిగా నిశ్చింతగా వుండొచ్చు!"

"నాకేమీ అర్థం అవడంలేదు. ఆడు నన్ను చంపడానికి తిరుగుతున్నాడని, ఆణ్ణి పట్టి అప్పగించేదాకా మావాళ్ళు దాచేయమన్నారని అన్నావు! ఇంట్లోంచి యివతలికి రావద్దన్నావు? ఇదంతా నాటకం అన్నమాట."

"దానికేంగాని ప్రయాణానికి సిద్ధంగా వుండు. రెండు రోజుల్లో వెళ్ళిపోదాం!"

"ఛీ! నేను రాను! నా బతుకే మంచిది కాదంటే నువ్వుకూడా యిలా తయారయావేటి?"

"ఒప్పుకో అమ్మా! నీకేం భయంలేదు! నేనూ వస్తాను మీకూడా! హాయిగా చిలకా గోరింకల్లా వుందురుగాని? నీకూ కష్టాలుండవు!—" ఎవరిదో ముసలిగొంతు.

"అక్కర్లేదు! మా బతుకు మేం బతగ్గలం! నన్ను పోనివ్వండి."

"వెళ్ళడానికి వీలులేదు!"

"ఏం! ఎందుకులేదు? నువ్వేమైనా పెళ్ళి మొగుడివా? వెళ్ళనివ్వకపోతే గట్టిగా అరుస్తాను తెలుసా!"

"అరిస్తే పీక నొక్కుతాను!"

"వదులూ!!"

సుబ్బిగాడింక ఓపిక పట్టలేక పోయాడు "తలుపుతియ్" అంటూ తలుపు కొట్టాడు.

మెరయుచు పొంగే
ఈనో
కడుపులోని
అస్వస్థతలను
ఎనిమిది
సెకెండ్లలో
పోగొట్టును!

అజీర్ణము, గుండెమంట లేక కడుపు ఉబ్బరం, ఏదయినా దీనితో ఉపశమనము కలుగును!

ఒక గ్లాసెడు మెరయుచు పొంగే ఈనో ఫ్రూట్ సాల్ట్ మీరు పుచ్చుకుంటే ఎనిమిది సెకెండ్లలో మీ కడుపులోని అస్వస్థత నయమగును. మీరు పరకడుపున కొంచెము ఎక్కువ మోతాదు త్రాగుతే, ఈనో సౌమ్యముగ, నిశ్చయమైన గుణము కలిగించే విరేచనముల మందుగా పనిచేయును. ఎల్లప్పుడూ ఈనో ఒక సీసా మీ యింట్లో ఉంచుకోండి.

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

ఆమ్ల నిరోధకమైన మెరయుచు పొంగే పానీయము

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

మోసగించుటకు వీలులేకుండా, సీలుచేయబడిన క్రొత్త సీసాలలో యిప్పుడు అమ్మకమునకున్నది (2 సైజులలో దొరుకుతోంది)

★ మాయమైన అమ్మాయి ★

ఆశేకశే విడిపోయాయనుకున్నాను తలుపులు.

అయితే నేను ముందే అనుకున్నట్టు లోపలి వ్యక్తి అటువైపు పారిపోదామని తలుపు తీయడం, మావాళ్ళకి దొరికి పోవడం రెండూ ఒకసారే జరిగాయి. "పికి నొక్కతావేం" అంటూ కానిస్టేబుల్ రాజు మెళ్లో తువాలుతో రెక్కలు విరగట్టాడు.

ముసిలిదాన్ని కూడా తీసికొని పోలీసు స్టేషనుకి వచ్చాం. రాజునీ, వాళ్ళ చెల్లెమ్మనీ, ఎస్. ఐ. గారినీ రేపు ఫస్టు బస్సుకి పంపమని కానిస్టేబుల్‌తో చెప్పి సుబ్బీ, నేనూ సైకిళ్ళెక్కాము.

*　　*　　*

"దొంగవెధవ! ఎంత నాటకం ఆడాడు! అసలు నీ కెలా తగిలిందిరా అనుమానం?" దారిలో అడిగాడు సుబ్బి.

జీవితంలో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని చవి చూడాలని ఆత్రుతపడడం మానవ స్వభావం. ఆ ప్రయత్నంలో నీతి నియమాల్ని వదిలేసి, జీవితాలనే తృణప్రాయంగా చూచేవాళ్లు కొందరుంటారు. అలాంటి వాళ్లలో వీర్రాజు ఒకడు. మొదటి భార్యను వదిలేశాడు. రెండో భార్యనుకూడా వదిలేసి మూడోదానికోసం ప్రయత్నించేడు. పాపం! దొరికిపోయాడు. బుఱ్ఱకథకు వెళ్లినరాత్రి యితడే ఏవో అల్లిబొల్లి కబుర్లు చెప్పి ఎక్కడో దాచేసివుంటాడు. మీకు నమ్మకం పుట్టేలాగ ఆ రాత్రి వెదికినట్టు నటించాడు. ఆ పొద్దున్నే బస్సుమీద యిక్కడికి తీసికొచ్చేశాడు. లేకపోతే సైకిలుండగా బస్సెక్కడ మెందుకురా? అప్పుడే తగిలింది నాకనుమానం. తానొక్కడే అయితే రాజును బస్సులో వుండి చూశాడుకదా, బస్సు ఆపి అక్కడే ఎందుకు దిగిపోకూడదు? జగ్గంపేట అక్కడికి యింకా అయిదుమైళ్లు పోవాలి గదా! మధ్యలో కొత్రావుల పల్లిదగ్గర బస్సుస్టాపు వుందిగా! అక్కడైనా దిగిపోవచ్చు. దిగిపోవడం మానే చూసీ చూడనట్టూరుకోనడమేం? పోనీ జబ్బుగావుండిబస్సుమీద పోతున్నాడనుకుందాం! అలాటివాడు జగ్గంపేటలోదిగి మళ్లీ సైకిలుమీద ఎదురు రావడమేం? యివన్నీ నా అనుమానాన్ని బలపరచేయ్. ఆ ముసల్ది పీడికి తెలిసి ఉన్నదై వుండొచ్చు. అలాటి వాళ్లకు యిలాటివాళ్లు జతపడుతూ వుంటారులే! ఏమైనా వీర్రాజు చాలా మంచివాడురా!"

సుబ్బిగాడు నవ్వుకున్నాడు.

కార్యసాఫల్యం అయినందుకు సర్దాగా వచ్చేశాం. అయితే మేం వచ్చేసరికి తెల్లారిపోతోంది. సైకిలు సుబ్బిగాడికిచ్చేసి యింటికి వచ్చేటప్పటికి వాకలి తుడుస్తోంది అమ్మ.

మెల్లగా భయం భయంగా నా గదిలోకి పోయి దుప్పటి తీసాను. "పనీ లేదూ! పాటూ లేదూ! పగలు తిరిగేదికాకుండా రాత్రిళ్లుకూడా..." అంటూ వినిపిస్తున్నాయి మాటలు.

'ఇంక ఆట్టే వినిపించుకో కూడద'ని దుప్పటి గట్టిగా ముసుగెట్టేసుకున్నాను. ★

END GREY HAIR

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసనగల "మన్ మోహిని ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు బలవిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. జ్ఞాపక శక్తిని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒకసీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/-లు

Guarantee Supplied on Special request

Sri Kalyan Aushadhalya

(A. P.) P. O. KORARI (Patna)

కలవరపడు స్త్రీలకు

"కుమారి" ("మాత్రలు) మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం,

౼ం (సాదా) రు. 3/-

(స్పెషల్) 5/-

(ఎక్స్ట్రా స్పెషల్) 8/

పోస్టేజీ ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40

స్టాకిస్టు: Indo Medical supplies

No. 3 Pauliappan st. Seven wells

Madras - 1.

మెక్లీన్సు యింతకు

ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును!

MTY 44 TEL